విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కార్పొరేషన్‌లో స్పందన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల వినతులు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, సహా వివిధ విభాగాలకు సంబంధించి 10 కమిషనర్‌కు వినతులు అందజేశారు. ఆయా విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న వివిధ విభాగాధిపతులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, త్రాగునీరు కోసం, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, పెన్షన్, ఇంటి స్థలాలు కోసం విభాగాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్క రించు కోవచ్చునన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ ఎస్సీ సత్య కుమారి, కె. హరిదాస్ డిసిపి, కెవి నాగ శస్త్రాబు ఎసిపి, ఎంహెచ్‌ఓ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, డిఇలు, ఏఈలు, 101 సచివాలయం సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర - కాకినాడ : కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల మధ్యలో ప్రజలు కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 08842357800 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలు తెలియజేయవచ్చునన్నారు. దీంట్లో భాగంగా సోమవారం ఆయనకు 05 ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ ఎస్సీ సత్య కుమారి, కె హరిదాస్ డిసిపి, కెవి నాగ శస్త్రాబు ఎసిపి, ఎంహెచ్ ఓ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, డిఇలు, ఏఈలు, 101 సచివాలయం సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శేఖర్ కుటుంబానికి ఎంపీ అనురాధ పరామర్శ

విశాలాంధ్ర - అంబాజీపేట : జి అగ్రహారం వైకాపా నాయకులు విత్తనాల ఇంద్ర శేఖర్, ఎంపిటిసి విత్తనాల దుర్గా భవాని కుటుంబ సభ్యులను స్థానిక పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ పరామ ర్శించారు. శేఖర్ తండ్రి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి విత్తనాల వెంకట సుబ్బారావు అకాల మరణంతో పితృ వియోగంతో బాధపడుతున్న శేఖర్ కుటుంబ సభ్యులను ఎంపి అనురాధ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట రాయుడు షణ్ముఖ, పితాని శెట్టి తదితరులు ఉన్నారు.

యువతకు ఉపాధి కల్పనా శిక్షణ

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ భవనంలో గల ఎన్‌ఏసిలో పార్లమెంటరీ నియోజక వర్గపు "స్కిల్ కాలేజ్‌లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నేషనల్ అకాడమీ అఫ్ కన్ స్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో "సీడాప్-డిడియూ-జికేవై" పధకం ద్వారా 18 సం నుండి 35 సం. వయోపరిమితి గల గ్రామీణ యువతకు, వృత్తి శిక్షణల ద్వారా,ఉపాధి అవకాశాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు జులై మొదటి పక్షం లో ప్రారంభం కానున్నాయని జిల్లా స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లమరాజు శ్రీరామ చంద్ర మూర్తి, నేక్ ఏ.డి. జె. రాజు సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేయర్, ఫోర్ మాన్ ఎలక్ట్రికల్ వర్క్స్ కన్ స్ట్రక్షన్.. కోర్సులకు శిక్షణతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. నిర్ణీత వేళలో బోధన, ఓ. జె. టి వృత్యంతర శిక్షణలతో శిక్షణా కార్యక్రమం మూడు నెలలు పైగా ఉంటుందన్నారు. ఈ కోర్సులకు అనుబంధంగా ఇంగ్లీష్,ఐ.టి, సాఫ్ట్ స్కిల్సు బోధిస్తారు. అర్హత గల యువత సర్వేయర్ కోర్స్ కు, ఫాకల్టీ డి.ఎస్. మూర్తి-మొబైల్ నెంబర్ -96667 71765 ను, కన్ స్ట్రక్షన్ ఫోర్ మాన్ ఎలక్ట్రికల్ వర్క్స్ కు ఫాకల్టీ కనకదుర్గామహలక్ష్మి, మొబైల్ నెంబర్: 62811-14627 కు సంప్రదించి తమ పేర్లు నమోదు చేయించు కోవాలని వారు ఆ ప్రకటన లో తెలిపారు.

6 నుండి నాటక పోటీలు

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల ఆరవ తేదీ నుంచి అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటకాలు నిర్వహిస్తున్నట్లు దయానంద బాబు, భామిరెడ్డి, అచ్యుత రామారెడ్డి తెలిపారు. 127వ అల్లూరి జయంతి, శత వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సీతారామరాజు నాటక కళా పరిషత్ 39వ వార్షికోత్సవ సందర్భంగా ఈ నాటకాల్లో 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటక పోటీలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి వివరాలను సోమవారం కాకినాడలోని క్షత్రియ పరిషత్లో నాటక కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి పంపన దయానంద బాబు, అధ్యక్షుడు కర్రి భామి, పరిషత్ అధ్యక్షుడు కర్రి అచ్యుత రామారెడ్డిలు వెల్లడించారు. ఈ పోటీలు స్థానిక సూర్య కళామందిరంలో ఆరవ తేదీ నుండి తొమ్మిది వరకు జరుగుతాయని చెప్పారు. సమాజంలో ఉన్న రుగ్మతలను, అసమానతులను రూపుమాపేందుకు ఈ నాటికలు ఎంతగానో దోహదపడతా యన్నారు. ఈ నాటికలను వీక్షించి జయప్రదం చేయాలని వారు కోరారు.

అధికారులు ప్రజా ప్రతినిధులను గౌరవించాల్సిందే

విశాలాంధ్ర - కాట్రేనికోన : ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ వారి సూచనలు, సలహాలు మేరకు ప్రభుత్వ నిబంధన ప్రకారము ప్రజలకు సేవలు అందించాల్సిందేనని కాట్రేనికోన ఎంపీడీవో ఎస్ వెంకటాచలం అన్నారు. సోమవారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు సానబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. గ్రామంలోని సబ్ సెంటర్లలో సిబ్బంది కొన్ని నెలలుగా గైర్హాజరైన మండల పిహెచ్సి వైద్యాధికారిణిలు వారికి వత్తాసు పలుకుతూ ప్రజా ప్రతినిధులతో తమకు పని ఏంటి అంటూ అవమానంగా మాట్లాడుతున్నారని కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వైద్యాధికారిణుల తీరును సభ్యులు ఖండించారు. గత సమావేశాలలో మండలంలోఎస్సి హాస్టల్ ఏర్పాటు, కాట్రేనికోన ఆర్టీసీ బస్సు షెల్టర్ అభివృద్ధి, డ్వాక్రా వివో అక్రమాలు పై మండల పరిషత్‌లో తీర్మానించినా అధికారులు నిర్లక్ష్యం వల్ల ఏ చర్య తీసుకోలేదని సర్పంచ్ సుధాకర్ ఆరోపించారు. గత అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎస్సి హాస్టల్ రాకుండా పోయిందన్నారు. పల్లంకురు గ్రామం నుండి ఇతర దూర గ్రామాలకు ట్రాక్టర్లు, లారీలపై అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెవెన్యూ పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని మండల ఆర్‌బికె అధ్యక్షులు నాతి సత్యనారాయణ ఆరోపించారు. కాట్రేనికోన మార్కెట్ గోడౌన్ లో రైతులు తక్కువ ధరకేధాన్యమును భద్రపరుచుకొని గిట్టుబాటు ధర పొందాలని ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశి హనుమంతరావు కోరారు. తమ ఇంటి వద్ద ట్రాన్స్ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉన్న దాన్ని వేరే చోటకు తరలించడానికి విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదని కాట్రేనికోన ఎంపిటిసి మొకా చంద్రనాగరత్నం ఏఈ నాగేశ్వరరావును నిలదీశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి నేల కిషోర్, డెల్టా చైర్మన్ ఏడిద చక్రపాణిరావు, సంసాని నాగేశ్వరరావు, ఏడిద సుబ్బారావు, ఈవోపీఆర్డి కామేశ్వరరావు, మండల జేఈఈ పకీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గోపాలపురం నియోజకవర్గంలో 12 మందిని సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించినట్లు దేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగ రామకృష్ణ విశాలాంధ్ర విలేఖరికి తెలిపారు ఆయన మాట్లా డుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి గ్రామ కమిటీలు బూత్ కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ నాటికి టిడ్కో గృహాల పంపిణీకి శ్రీకారం

విశాలాంధ్ర - రాజానగరం : పట్టణ ప్రాంతంలో ఇళ్లు లేని నిరుపేదల సొంత ఇంటి కల సాకారం చేసేందుకు డిసెంబర్ నాటికి టిడ్కో గృహాలు పంపిణీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, టిడ్కో చైర్మన్ జే.ప్రసన్న కుమార్, ఎండి సిహెచ్.శ్రీధర్,వివిధ శాఖల అధికారులతో కలిసి నియోజకవర్గంలోని జగన్నధపురం పరిధిలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలో రెండు లక్షల 62 వేల మందికి టిడ్కో ఇళ్ళ పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో 5 వేల టిడ్కో ఇళ్ల పంపిణీకి కార్యాచరణ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో పూరి గుడిసె లేకుండా అర్హులైన పేదలకు ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసి టిడ్కో గృహాలను అందించడం జరుగుతుందన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరం మునిసిపల్ పరిధిలో ఉన్న టిడ్కో గృహాలపై సమీక్ష చేశామన్నారు. కాలనీల్లో పూర్తి స్థాయిలో త్రాగునీరు, రహదారులు, మురుగునీరు పారుదల కాలువలు, విద్యుత్, అనుసంధాన రహదారి వంటి కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. నెలాఖరు నాటికి లక్ష ఇళ్ళను అందించాలని లక్ష్యం కాగా 75 వేల ఇళ్లు అందించినట్టు చెప్పారు. రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కొవ్వూరు పరిధిలోని కేటగిరీ ఏ పరిధిలోని 240 ఇళ్లను ఒక్క రూపాయితో లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వనున్నట్టు చెప్పారు.కేటగిరీ సి లో ఉన్న 240 ఇళ్లకు గాను 165 మందికి బ్యాంకు రుణాలను మంజూరు చేసినట్లు, మిగిలిన వారికి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రుడా చైర్ పర్సన్ మెడపాటి షర్మిళ రెడ్డి, కొవ్వూరు పురపాలక సంఘం చైర్ పర్సన్ బావన రత్నకుమారి,వైస్ చైర్మన్ లు మన్నే పద్మావతి, గంధ్రోతు అంజలి దేవి, జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత , టిడ్కో చైర్మన్ జే. ప్రసన్న కుమార్, ఎండి సిహెచ్. శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, టిడ్కో ఇంజనీర్లు పి.గోపాల కృష్ణ రెడ్డి, బి.శ్రీనివాస రావు, ఎం ఎస్ స్వామి నాయుడు, జీ.నాగేశ్వరి, కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పేదల స్థలాల్లో మట్టిని తవ్వేస్తున్నారు

విశాలాంధ్ర - కొత్తపేట : వైసీపీ నేతల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతున్నది. కొత్తపేట మండలం మోడేకుర్రు చర్చి పేటలో 5.52 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 229 మంది పేదలకు ఇళ్ల స్థలాలుగా పట్టాలు ఇచ్చారు. ప్రస్తుతం లబ్ధి దారులకు స్థలాలు అందించడం కార్యక్రమంగా పెట్టుకున్నారు. లబ్దిదా రులకు స్థలాలు అందించడానికి ముందుగానే ఆ స్థలాల్లోని మట్టిని వైసిపి నాయకులు తవ్వుకు పోతున్నారు. అదేమని ప్రశ్నిస్తున్న స్థానికులకు గ్రామ సచివాలయం రైతు కేంద్రాలు నిర్మాణాల కంటూ సాకులు చెప్తున్నారు. ఇళ్ల స్థలాలకు సేకరించిన స్థలాల్లో మెరక పేరుతో అక్కడక్కడ మట్టితో పూడ్చారు. ఇప్పుడు వందల వాహనాలలో అక్కడ నుండి మట్టిని తరలించకపోయి సొమ్ము చేసుకున్నారు. మెరక చేసిన స్థలాల్లో ఇప్పుడు మట్టిని తవ్వేసుకోవడం వలన ఆ భూములు పల్లం అవుతున్నాయి. కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసిన భూమిలో మెరక పేరుతో మట్టిని తరలించి ఇప్పుడు అదే స్థలంలో మట్టిని తవ్వేయడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. వైసీపీ నేతల మట్టి దోపిడీని అడ్డుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని కంతంశెట్టి శ్రీనివాసు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి శ్రీను, మండల పరిషత్ ప్రతిపక్ష నేత, పల్లి ఏసు నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు బొక్కా వెంకట కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, వానపల్లి ఉప సర్పంచ్, చిలకలపూడి తాతాజీ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు చిట్టూరి ఆదినారాయణ, మాజీ ఎంపి టిసి, సరేళ్ల రాజబాబు యూనిట్ ఇన్‌చార్జి చిట్టూరి గంగాధరం తెలుగుదేశం పార్టీ నాయుకులు కోరుతున్నారు.

పేదలకు మరిన్ని సేవలు అందించేందుకు జగనన్న సురక్ష పథకం

విశాలాంధ్ర - రౌతులపూడి : మండలంలోని గిడజాం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష పథకాన్ని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. మరిన్ని సేవలు అందించేందుకు జగనన్న సురక్ష పథకం ప్రారంభించారన్నారు. నెల రోజులు పాటు గ్రామాల్లో పర్యటించి అన్ని రకాల సేవలు అందిస్తా మన్నారు. కులధ్రువీ కరణ, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. మండలంలోని వేల కుటుంబాలకు జగనన్న సురక్ష పథకం ద్వారా మేలు జరుగుతుందన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎం. గోవిందు, తహసీల్దారు జి. భీమారావు, ఈఓపిఆర్‌డి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నిమ్మగట్ల పరంజ్యోతి, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ రామకుర్తి బాబ్జి, ఎస్ అగ్గి రామచంద్రరావు, రౌతులపూడి ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో బాలుడి మృతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్: ధవళేశ్వరంలో బైక్ పై వెళు తున్న వారిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న తండ్రి బస్సు పక్కకు పడిపోగా బాలుడు బస్సు కింద పడిపోయాడు. బస్సు డ్రైవర్ బ్రేక్ వేసినా ప్రయోజనం లేకపోయింది. బస్సు బాలుడిని కొంచెం దూరం ఈ డ్చుకుంటూ వెళ్ళింది. దీంతో బాలుడు తల తగిలి తీవ్ర రక్తస్రావంతో మెదడు కూడా బయటికి వచ్చేయడంతో అక్కడక్కడికే మృతి చెందాడు. బాలుడు మరణం చూసి తండ్రి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్థానికులు బస్సు డ్రైవర్ ని కొట్టడంతో పాటు బస్సును కూడా ధ్వంసం చేశారు. పోలీసులు డ్రైవర్‌కి రక్షణ కల్పించి ప్రమాదం జరిగిన కారణాలు కేసు దర్యాప్తులో తెలియ చేస్తారని చెప్పారు

జగనన్న సురక్షతో సమస్యలు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జగనన్న సురక్ష ద్వారా సమస్యలు సత్వరం పరి ష్కారం చేయడం జరుగు తుందని కాకినాడ జిల్లా వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతల రాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం బురద కోట గ్రామ పంచాయతీ సమీపంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. గత వారం రోజులుగా ఇంటింటికి వాలంటీర్లు, గృహ సారథులు వెళ్ళి సమస్యలను తెలుసుకున్నారని, వాటికి సంబంధించిన పలు రకాల మంజూరు పత్రాలను మండల అధికారులు అందజేశారు. ఆధార్ కార్డులకు ఫోన్ నెంబర్ లింక్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల చిన్నలమ్మ, ఎంపీడీవో ఎం.కుమార్ బాబు, తహసీల్దారు పివివి గోపాలకృష్ణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిడికిలి మట్టి తీసినా ఊరుకోం

జనసేన నాయకులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో గల కోదండరాముని చెరువులో అక్రమంగా మట్టి, గ్రావెల్‌లను తరలించుకుపోతున్న వైనాన్ని గత నాలుగురోజుల నుంచి జనసేన నాయకులు అరవ వెంకటాద్రి నాయుడు, గొల్లప్రోలు మండల జనసేన అధ్యక్షులు అమరావతి వల్లీ రామకృష్ణ,జనసేన నాయకులు గారపాటి చంటిబాబు, ఆయకట్టురైతులు కలిసి అక్రమంగా తరలించుకు పోతున్న మట్టి,గ్రావెల్ తవ్వకాలు జరగకుండా ఉద్యమం చేస్తున్నారు. ఈ ఉద్యమానికి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, పిఎసి సభ్యులు పంతం నానాజీ,జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాకినేని శేష కుమారి, జనసేన నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి గ్రామరైతులు, గ్రామ యువత, జనసేన నాయకులు,జనసైనికులు, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర - కరప : కరప గ్రామ సచివాలయం-2లో జగనన్న సురక్ష సర్టిఫికెట్స్ పంపిణీ చేసినట్టు ఎంపీడీవో కే. అప్పారావు తెలిపారు. గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతిలోహిదాస్, ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు, అప్లై చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, పంచాయితీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు, ఆర్ఐ మాచరావ్, బి సూర్యనారా యణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 124 అర్జీలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్: స్పందన, జగనన్నకు చెబుదాం(జేకేసీ)కు పరిష్కారం నిమిత్తం ప్రజల నుంచి వచ్చే వినతులను నూరు శాతం పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత అధికారు లను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్ భరత్, డిఆర్వో జి.నరశింహులుతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 124 అర్జీలు రాగా ఆన్ లైన్ లో 103, ఆఫ్ లైన్ లో21 అర్జీలు ఉన్నాయన్నారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి అందే వినతులను అదేరోజు పరిశీలించే విధంగా జిల్లా శాఖాధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

శంఖవరంలో ధ్రువ పత్రాలు అందజేత

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరంలో జగనన్న సురక్ష ద్వారా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఎంపీపీ పర్వత రాజబాబు అర్హులకు ధ్రువ పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూరు శాతం పథకాలు అందించాలనేదే జగనన్న లక్ష్యం అని జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో గల సచివాలయం 1 నందు జగనన్న సురక్ష కార్యక్రమం పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పర్వత మాట్లాడారు. శంఖవరం గ్రామంలో తొమ్మిది వేల కుటుంబాలు ఉండగా 8000 కుటుంబాలకు నూరు శాతం పథకాలు అందుతున్నా యని మిగిలిన కుటుంబాలకు చిన్న చిన్న కారణాల వలన, సాంకేతిక లోపం వలన, పథకాలపై పూర్తి అవగాహన లేకపోవడం వలన లబ్ధి చేకూరలేదని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మిగిలిన కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్వత రాజబాబు, తహసిల్దార్ కే సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో గరగ శివ రామకృష్ణయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి పి గాంధీ, ఆర్ఐ రేవతి, సెక్రటరీ శ్రీరామచంద్రమూర్తి, శంకరాచార్యులు, సత్య వెంకట్, వీఆర్వోలు సీతారాం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలో సోమవారం ఇంజనీరింగ్ క్యాంపస్ మీడియా మేనేజర్ పెదబ్రహ్మాదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి ఆదర్శవంతంగా జరుపు కున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు లేదా పెళ్లి రోజు నాడు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కన్స్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, క్యాషియర్ పెను మల్లు సత్యనారాయణ రెడ్డి, డి శివప్రసాద్, పి గంగాధర్ ఆదిత్య సిబ్బంది తదితరులు గంగాధర్‌కు పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ -సెట్‌లో ఆదిత్యకు అత్యుత్తమ ర్యాంకులు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ లలోని పాలి టెక్నిక్ కళాశాల లకు చెందిన ఆదిత్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఈ-సెట్‌లో ర్యాంకుల పంట పండించారు. ఏపీ ఈసెట్ 2023 పరీక్షా ఫలితాలలో స్టేట్5,6,8,8,10వ ర్యాంకుతో పాటుగా వందలోపు 39 ర్యాంకులను సాధించడం విశేషం. కె రామ్ తేజ (సిఎస్ఇ బ్రాంచ్ విద్యార్థి) రాష్ట్రస్థాయి 5వ ర్యాంక్, డి.మహేశ్వరి(ఈసిఇ బ్రాంచ్ విద్యార్థి) 6వ ర్యాంక్, పి రమేష్ (సిఎస్ఇ బ్రాంచ్ విద్యార్థి) 8వ ర్యాంక్, వివిఎస్ చరణ్(ఈసిఇ బ్రాంచ్ విద్యార్థి) 8వ ర్యాంక్, డి రమ్యశ్రీ (ఈసిఇ బ్రాంచ్ విద్యార్థి) 10వ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయి టాప్ 10లో 5ర్యాంకులను కైవసం చేసుకున్నారని ఆదిత్య విద్య సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. వీటితో పాటు 13,15,17,18,24, 30,49,50 వంటి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంక్ లతో 50లోపు 13ర్యాంకులతో పాటుగా మొత్తంగా 100లోపు 39 ర్యాంకులు ఆదిత్య సొంతం చేసుకుంది.

సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర - ఆలమూరు : సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం పనిచేస్తుందని అంబేద్కర్ కోన సీమ జిల్లా ఆలమూరు మండల వైసీపీ మండల కన్వీనర్, చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు సచివాలయం 1 పరిధిలో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, చెముడులంక సచివాలయం 2 పరిధిలో సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దారు ఐపీ.శెట్టి,ఎంపీడీవో జాన్ లింకన్ కలిసి పలు శాఖల అధికారులతో రెండు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు 11 రకాల సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎనమదల నాగేశ్వరరావు,నామాల శ్రీనివాస్, పలుశాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7న ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.29వేల 400 కోట్లు కోత పెట్టి ఈ పథకాన్ని ఎత్తి వేయడానికి నరేంద్ర మోడీ అనేక కుట్రలు చేస్తున్నారని దీనిని వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత ఎం. శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం ప్రాథమిక సభ్యుడు తాటిపాక మధు విమర్శించారు. సోమవారం కాకినాడ జిల్లాలో పవర చీడిగా గంగనాపల్లి తదితర ప్రాంతాల్లో ఎన్. శ్రీనివాసరావు నాయకత్వంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు చేర్పించారు. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాసరావు, తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పనికల్పించాలన్న లక్ష్యానికి రూ.2.40 లక్షల కోట్లు అవసరమవుతాయన్నారు. గత బడ్జెట్లో రూ.89 వేల 400 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో 29 400 కోట్లు కేటాయించారని క్రమక్రమంగా ఈ పథకాన్ని ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు వేస్తున్నారన్నారు. ఈనెల 7న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం రాజమండ్రి చేరుకోవాలని బిమోలు భూ సమస్య జగనన్న ఇల్లు ఉపాధి హామీ అయితే అంశాలపై 7వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుందని దీనికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జల్లి విల్సన్, ఆవుల శేఖర్ హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని ఎం. శ్రీనివాసరావు, తోకల ప్రసాద్, తాటిపాక మధు పిలుపునిచ్చారు.

రైతు బజారులో టమాట విక్రయ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ప్రజల సౌకర్యార్థం సబ్సిడీ ధరపై కిలో రూ.50 లకు నేటి నుంచి రైతు బజార్లు ద్వారా టమాటాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలోని రైతు బజారు నందు టమాటా అమ్మకాలను జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా పలమనేరు నుంచి తొలి విడతగా 5 వేల కేజీల టమాటా ఒక లారీ లోడు తీసుకుని వచ్చినట్టు ఆయన తెలిపారు. ఎనిమిది రైతు బజార్ల ద్వారా వినియోగ దారులకు సబ్సిడీ పై టమాట అమ్మకాలు జరపడం జరుగుతుందని, డిమాండ్ మేరకు రాష్ట్ర స్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి దిగుమతి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఎం. సునీల్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్బంధంలో రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: గ్రామ సర్పంచులు, పంచాయతీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపుతో, నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్త సర్పంచులు తాడేపల్లి లో సోమవారం నిర్వహించనున్న గ్రామ పెద్ద సత్తా చూపిద్దాం కార్యక్రమానికి బయలుదేరి వెళ్లేందుకు సిద్ధమైన తాడిపర్రు సర్పంచ్ గృహ నిర్బంధంకు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉండ్రాజవరం మండలం, తాడిపర్రు గ్రామ సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబును పోలీసులు ఆయన ఇంటి వద్దకు చేరుకుని, ఆదివారం రాత్రి నుండి గృహం నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, ఉపసర్పంచ్ లు, పంచాయతీ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు వోటర్లుగా కనీసం 20 లక్షల మంది ఉంటారని, ఈ సంఖ్య ప్రభుత్వాల గెలుపు, ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉందని, అటువంటి సర్పంచులను తక్కువగా చూడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సంక్షేమ పథకాల ప్రభుత్వం

విశాలాంధ్ర - సామర్లకోట : అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలబడిన సంక్షేమ ప్రభుత్వం మాది అని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అన్నారు. జగనన్న సురక్షలో భాగంగా రెండవ సచివాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, వైస్ చైర్మన్ ఉబ జాన్ మోజస్, మరో వైస్ చైర్మన్ గోకిన సునేత్రాదేవి పలువురు అధికా రులు, సీఆర్పీలు, సర్టిఫికెట్లు అందుకోవడానికి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కంటి వెలుగులో వృద్ధులకు పరీక్షలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: జగనన్న కంటివెలుగు కారక్రమంలో బాగంగా, సోమవారం ఉండ్రాజవరం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని, ఉండ్రాజవరం -1, ఉండ్రాజవరం-3 సచివాలయం లలో 60 సం.ల పైన బడిన వారికి కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ 60 సం.ల పైన బడిన అవ్వ, తాతలందరూ ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని సద్వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 45 మందికి కళ్ళజోళ్ళు అవసరం అవుతాయన్నారు. కొయ్యలగూడెం ఆప్తలమిక్ అసిస్టెంట్లు, చక్రవర్తి, రాంబాబు లు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ నర్స్ కే.డి.వి.ఎల్.కుమారి, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

11 సేవలు సత్వరమే పరిష్కారం

విశాలాంధ్ర - జగ్గంపేట : గడప గడపకు మన ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా సత్వరమే అందిం చడం జరుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి 29వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమాలను రోజుకు ఒక సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒమ్మి రఘురామ్, ఎంపీడీవో వసంత్ కుమార్, అధికారులు, పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని కాండ్రేగుల గ్రామంలో పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి చెందాడు. సోమవారం ఉదయం నుంచి భానుడు తన ప్రతాపాన్ని చాటాడు. మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో కారు మబ్బులు కొమ్ముకొని ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో పిడుగులు పడ్డాయి. మండలంలోని కాండ్రేగుల గ్రామానికి చెందిన రామిశెట్టి సత్తిబాబు (50) అనే రైతు తన పొలంలో గేదెలను తీసుకుని వెళ్ళాడు. పిడుగు పడే సమయానికి తన పొలంలో ఒక చెట్టు కింద కూర్చుండగా పిడుగు తన మీద పడింది. దీంతో సత్తిబాబు మృతి చెందాడు. సత్తిబాబుకు భార్య ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. సత్తిబాబు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: గురు పౌర్ణమి సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో ఉన్న సుందర సాయి ఆలయం వద్ద మహిళలు షిరిడి సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారి ఆలయానికి ప్రత్యేక అలంకరణ చేసి , భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మట్ట సత్యనారాయణ సతి సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. చిన్నారులు బాబా వారి గీతాలాపన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఏవి వెంకటరమణ, చింతా శ్రీదేవి, వి .పుష్పలత, ఏవి సీతారామరాజు, సిహెచ్ జానకిరామ్, వి. ధనరాజు, కౌశిక్, రౌతు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత లేదు

విశాలాంధ్ర-ఏలూరు: పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత మీకు లేదని బొద్దాని శ్రీనివాస్,ఘంటా ప్రసాద్‌లను జనసేన పార్టీ నగర అధ్యక్షుడు కాశీ నరేష్, మండల అధ్యక్షులు వీరంకి పండు హెచ్చరించారు. రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే సొంత కష్టార్జితంతో రూ.30 కోట్లను కుటుంబానికి రూ.1లక్ష చొప్పున ఇచ్చిన ఘనత ఒక పవన్ కళ్యాణ్ కి చెందిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ పనులు చేశారని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. బీసీలకు జగన్ ప్రభుత్వం ఉద్ధరించింది ఏమీ లేదని కేవలం పదవులు ఇచ్చి వాళ్ళ హక్కులను జగన్ కాళ్ళ కింద పెట్టుకోవడం బీసీలకు సరైన న్యాయం అందిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, ఇసుక, భూ దందాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని రాబోయే ఎన్నికలలో ప్రజలు వైసీపీ చిత్తుగా ఓడించి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోశపత్తి రాజు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శులు బొండా రాము, బొత్స మధు, పసుపులేటి దినేష్, కందుకూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోఆర్డినేటర్‌గా అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - కలిదిండి: కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించాలని పార్టీ సీనియర్ నాయకుడు నంబూరి వెంకట రామరాజు (తాడినాడ బాబు) కోరారు. సోమవారం మండలంలోని తాడినాడ గ్రామంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విజయానికి విశేష కృషి చేశామన్నారు. మూడుసార్లు అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును పరిశీలించారని పలు కారణాలవల్ల ఆ అవకాశం ఇతరులకు వెళ్లిందన్నారు. ప్రస్తుతం కైకలూరులో టిడిపి ఇన్‌చార్జి, వైసీపీ లోకి వెళ్లడం వల్ల ఆస్థానం ఖాళీగా ఉందన్నారు. ఇన్‌చార్జి నియమాకం లేకపోవడం వల్ల పార్టీలోని నాయకులు ఎవరికి వారే యమునా తీరేలా ఉన్నారు. తనకు కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగిస్తే పరిస్థితులను చక్కదిద్ది పార్టీ విజయానికి విశేష కృషి చేస్తానన్నారు. తనకు కోఆర్డినేటర్‌గా బాధ్యతలు ఆశిస్తున్నానని ఎమ్మెల్యే టికెట్ ఆశించడం లేదని అన్నారు. ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - గణపవరం: ఎవరైనా వ్యక్తి ఆపదలో పడితే ఆ వ్యక్తిని ఆదుకోవడం మానవ ధర్మం అని జనసేన నాయకుడు గణపవరం గ్రామానికి చెందిన లక్ష్మీ గ్రూప్ అధినేత సూరెడ్డి శ్రీనివాసరావు సోమవారం అన్నారు. భీమవరంలో జరిగిన వారాహి యాత్రలో గణపవరం మండలం ఎస్ కొందేపాడు గ్రామనికి చెందిన షేక్ అలీషా అనే యువకుడికి ప్రమాదవశాత్తు కాలు విరిగిందని ఈ విషయం తెలిసిన వెంటనే సురెడ్డి శ్రీనివాసరావు, ఈరింకి లక్ష్మీ చికిత్స పొందుతున్న హాస్పిటల్ కు వెళ్ళి అతనికి నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అతని కుటుంబ కలిసి మెరుగైన వైద్యం చేయించాలని కోరినట్లు తెలిపారు. వారితో పాటు కట్రెడ్డి నాని, సూరెడ్డి కల్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తమ సర్వీసులో ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు టీవీ రామకృష్ణ దివి విజయసారథి, సయ్యద్ జానీ, కె .ఎస్.ఎస్. సుశీలావతి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయం ప్రకారం గురుపూర్ణిమ రోజు గురువులను సత్కరించుకోవడం ఆనందదాయకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత ప్రతి మనిషి జీవితంలో అంతటి విశిష్టత కలిగిన వ్యక్తి కేవలం గురువు మాత్రమే అన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ సీనియర్ నాయకులు అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు కార్యదర్శి కొండపల్లి పండు, మాజీ అధ్యక్షుడు భవిరిశెట్టి మురళి, నంబూరి రామచంద్రరాజు చందు, మారుమూడి మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆ విజయం అపూర్వం

విశాలాంధ్ర-పాలకొల్లు: ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జూనియర్స్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో, పశ్చిమగోదావరి జిల్లా మహిళా జట్టు విజేతగా నిలవడం సంతోషంగా ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మద్దాల వాసు అన్నారు. ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నూజివీడులో గత 4 రోజులుగా జరుగుతున్న బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో, జరిగిన ఫైనల్ మ్యాచ్ లో, తూర్పుగోదావరి జిల్లా జట్టు మీద గెలుపొంది పశ్చిమగోదావరి జిల్లా విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో పాలకొల్లు నుండి ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ పూర్వ విద్యార్థిని రేలంగి మహతి చక్కని ప్రతిభ కనబర్చడం అన్నారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. కృష్ణారెడ్డి, సెక్రెటరీ జి శ్రీనివాస్ ల పర్యవేక్షణలో టీమ్ కోచ్ జి. మురళి క్రీడాకారులకు చక్కని శిక్షణ అందించారంటూ కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులకు, అసోసియేషన్ సభ్యులకు మద్దాల వాసు సోమవారం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

జులై 4న నూతన సెల్టోస్‌ను ఆవిష్కరించనున్న కియా ఇండియా

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం: ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా నుంచి జులై 4న కొత్త సెల్టోస్ విడుదల చేస్తున్నామని కియా ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. కొత్త అవతారంలోని సెల్టోస్, తాజా డిజైన్ శ్రేణిలోనే మెరుగైన ఫీచర్స్ ను కలిగి ఉందన్నారు. తమ శ్రేణిలోని ప్రముఖ ఫీచర్స్ మరియు డిజైన్ నాయకత్వంతో ఆటోమొబైల్ పరిశ్రమలోనే సెల్టోస్ బ్రాండ్ కొత్త విప్లవాన్ని ఆరంభించిందన్నారు. కొత్త సెల్టోస్ శ్రేణిని మరోసారి పునః కనుగొనడానికి సిద్ధంగా ఉందని, కియా 30 జూన్ న కొత్త సెల్టోస్ టీజర్ ను కూడా విడుదల చేసిందన్నారు.ఆగస్ట్ 2019లో కియా సెల్టోస్ ఆవిష్కరణతో భారతదేశపు మార్కెట్ లోకి అడుగు పెట్టిందని, భారతదేశపు ఆధునిక వినియోగదారుల హృదయాలను చూరగొంది. అతి తక్కువ సమయంలో కేవలం 46 నెలల్లో, సెల్టోస్ 5 లక్షల మైలురాయి సేల్స్ ను దాటిన అతి వేగవంతమైన ఎస్ యూవీగా మారిందని తెలిపారు.

జగనన్న సురక్ష ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి

విశాలాంధ్ర-పెదవేగి: అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధిఅందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి తెలిపారు. సోమవారం పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వార్డు సచివాలయం పరిధిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. జూన్ 24 నుండి జూన్ 30 వరకు వారం రోజులుగా వార్డు వాలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల సర్టిఫికెట్లకోసం ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ ధరఖాస్తులను జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరం ద్వారా పరిష్కరిస్తున్న తీరును జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొందరికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, ఆధార్ కు ఫోన్ కు అనుసంధానం, సిసిఆర్ సి కార్డులు, కొత్తరేషన్ కార్డు లేదా విభజన, కుటుంబ వివరాలలో మార్పువంటి సర్టిఫికెట్లు, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూరుశాతం సంతృప్తి స్థాయిలో అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పిమ్మట అదే గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని జాయింట్ కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలతో భారీ వర్షం

విశాలాంధ్ర-పోదూరు: మండలంలో సోమవారం సాయం కాలం వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఎండలకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పలు గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం వలన నారు మడులకు నీటి సమస్య తీరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వైజ్ ఇంజినీరిగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు ప్రభుత్వం తీసు కొచ్చిన నూతన విద్యా విధానం ఎంతో ఉపయోగపడుతుందని వైజ్ ఇంజినీరింగ్ కళాశాల డాక్టర్ ఎం. అరవింద్ కుమార్ అన్నారు. సోమవారం వైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో గోపాలపురం, నల్లజర్ల మండలాలకు చెందిన ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు స్మార్ట్ టివి, ఐఎఫ్‌పి, బైజ్యూస్ కంటెంట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంతో ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం అందుతుందన్నారు. డిజిటల్ విద్యా బోధన ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాభివృద్ధి పెరుగుతుందన్నారు. కళాశాల ఆధ్వర్యంలో అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞాన శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. గతంలో బ్లాక్ బోర్డుకే పరిమితమైన విద్య నేడు ప్రభుత్వ నూతన విద్యా విధానంతో డిజిటల్ బోధన వరకు చేరుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రతీ విద్యార్థి సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవడానికి డిజిటల్ విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 8 రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జి. శ్రీనివాసరావు, ఎఎంఓ. కె.గౌరీశంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి కారం సత్యవతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ అధ్యక్షురాలు తోడం సీతమ్మ అధ్యక్షతన వేలేరుపాడు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగు, వైరల్ వ్యాధులపై గ్రామాల వారీగా ఇంటింటి సర్వే చేసి వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వైద్యశాలలో, వైద్య సబ్ సెంటర్లో డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, జంగారెడ్డి గూడెం వైద్యశాలల్లో రోగులకు అనుగుణంగా పడకల సంఖ్యను పెంచాలన్నారు. అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలను తగ్గించా లని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పి ఓ డబ్ల్యు డివిజన్ ఉపాధ్యక్షురాలు గద్దాల వీరమ్మ, సహాయ కార్యదర్శి ఎస్కే ముని, కోశాధికారి సోయం వసంత, కట్టంరత్తమ్మ, కుంజ రాజమ్మ, సాయం బజారమ్మ, విజయ మడివి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అత్యాశకు పోతే ఆస్తులు మాయం

- ఖాళీ స్థలాలు ఆదమరిస్తే అంతే సంగతులు
- నకిలీ మరణ పత్రంతో విక్రయం చేసిన ముగ్గురి అరెస్ట్
- డిఎస్పి కె. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - రాజానగరం : రాజానాగరం మండలంలో భూములకు విపరీతమైన డిమాండ్లు ఉండడంతో కొంతమంది ఆన్లైన్ మోసాలకు తెర తీస్తున్నారని, అత్యాశకు పోతే అమాయకుల ఆస్తులు మాయం అయ్యే ప్రమాదం ఉందని నార్త్ జోన్ డిఎస్పి కె.వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన రాజానగరం పోలీస్ స్టేషన్‌లో పి.కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశం లో ఇందుకు సంబంధించి డిఎస్పి కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం లోని పండువ గ్రామానికి చెందిన వేగేశ్న వెంకట రంగా అచ్యుత సత్యనారాయణ రాజు అనే వ్యక్తి తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని జీఎస్ఎల్ ఆసుపత్రి సమీపంలోని జీపిఆర్ లేఔట్ నందు సర్వే నంబర్ 471/1లో 402 గజాలు స్థలాన్ని 2002 ఏడాదిలో కొనుగోలు చేశారన్నారు. ఇటీవలే ఆన్లైన్ నందు స్థలానికి సంబంధించి ఈసి చూడగా వేరొకరి పేరున రేజిస్ట్రేషన్ జరిగినట్టు గుర్తించి కంగు తిన్నాడా న్నరు.దీంతో బాధితుడు రాజానగరం స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.దీనిపై నార్త్ జోన్ డిఎస్పి కె.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో, సిఐ పి.కాశీ విశ్వనాథం సారథ్యంలో ఎస్ఐ వై.సుధాకర్ దర్యాప్తు చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో రాజమహేంద్రవరంనికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి స్థల యజమాని దత్త సర్టిఫికెట్ నకిలీ పత్రం సృష్టించి విక్రయించినట్లు గుర్తించారన్నారు. ఎవరైనా ఇటువంటి మోసాలు బారిన పడితే తక్షణమే తమకు ఫిర్యాదు చేయాలని డిఎస్పి కోరారు. ఈ సమావేశంలో సిఐ కాశీ పి.విశ్వనాథం, ఎస్ఐ వై.సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం రూరల్ పేరూరు పంచాయతీ పరిధిలోని కొంకాపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు బొంతు గోవిందుశెట్టి, ఎంపీటీసీలు చొల్లంగి సుబ్బరామ్, శ్రీనివాస్, నాయకులు సూదా గణపతి, ముత్యాల నాగమణి, అప్పారి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలు శుభపరిణామం

విశాలాంధ్ర - కొత్తపేట : గౌడ కులస్తులకు సీఎం పదవి కట్టబెట్టాలని జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అనడం మంచి శుభ పరిణామమని రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ హర్షం వ్యక్తం చేశారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ బీసీ కులాలలో గౌడవలు సృష్టిస్తున్నారని గౌడ కులస్తులకు సీఎం కావాలని జనసేన పార్టీ అభిమతమని అన్నారని పవన్ కళ్యాణ్ ఈ మాటలను ఆచరిస్తే గౌడ కులమంతా మీ వెంటే నడుస్తుందని అన్నారు.

వర్షం కోసం పాల పొంగులు

విశాలాంధ్ర-దేవరపల్లి: వరుణ దేవుని కటాక్షం కోసం దేవరపల్లి విజయ దుర్గ ఆలయంలో పాలపొంగులు కార్యక్రమం నిర్వహించారు ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు అనంతరం భక్తిశ్రద్ధలతో ఆలయం ప్రాంగణంలో పాల పొంగులు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు జూలై నెల సగం రోజులు పూర్తయిన ఇప్పటివరకు వర్షం పడకపోవడం ఆందోళనకారంగా ఉందని తెలిపారు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పాల పొంగులు నిర్వహిస్తే వర్షం పడుతుందనే నమ్మకంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

తులాభారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయంలో తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవరపల్లి కి చెందిన పిచ్చుకల బ్రహ్మాజీ సుజాత దంపతుల కుమార్తెకు పటిక బెల్లం తో తులాభారం నిర్వహించారు తూచిన పటికి బెల్లం ను భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కమిటీ సభ్యులు కామిశెట్టి దుర్గారావు, కామిశెట్టిమాంగ పిచ్చుకల చంద్రయ్య, గారపాటి అప్పారావు, పైడికొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం: భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. మండలంలో రఘుదేవపురం గ్రామంలో కోపరేటివ్ బ్యాంక్ వద్ద గల శ్రీ షిరిడి సాయి గుడిలో సోమవారం అంగరంగ వైభవంగా 18వ గురుపౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు శరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీనిలో భాగంగా గుడిలో తెల్లవారుజాము నుంచే సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల్లో నుండి భక్తులు ఆలయంకు చేరుకొని పూజలు చేశారు. ముగ్గళ్ల గ్రామానికీ చెందిన మన్యం శివ, ప్రసన్న దంపతులు పీటల పై కూర్చుని పూజలు చేశారు. అనంతరం రెండు వేల మంది భక్తులకు అన్న సమారాధన ఆలయ కమిటీ వారు చేశారు. దీనిలో ఉత్సాహంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో 30మంది చేరిక

విశాలాంధ్ర - సీతానగరం: రెడ్ క్రాస్ లో 30 మంది సభ్యులు చేరినట్టు రెడ్ క్రాస్ చైర్మెన్ పెదపాటి రమేష్(డాక్టర్ బాబు) తెలిపారు. మండల వ్యాప్తంగా సోమ వారం డాక్టర్ బాబు అధ్వర్యంలో 30 మంది సభ్యులు రెడ్‌క్రాస్ లో చేరారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ సీతానగరం మండలంలో ప్రతి గ్రామంలో రెడ్ క్రాస్ సభ్యత్వం చేయటం జరుగుతుందని దీనిలో డిస్టిక్ కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ కూడా పాల్గొంటారని అన్నారు. రెడ్ క్రాస్ సభ్యులుగా డాక్టర్ రాజు, అర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ అవినాష్, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మాజీ జెడ్పీటీసీ కె భాస్కరరావు, డాక్టర్ రమేష్ బాబు, వలవల వెంకటరాజు, ఉప సర్పంచ్ ద్వారపూడి రామకృష్ణ, అంబటి రమణ, దాకే రఘు, వలవల వల్లీ, మొదలగు సభ్యులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.

తిరుమలాయపాలెం నిందితులపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం దళితులకు మద్దతుగా నిడదవోలు డిప్యూటీ తహసీల్దారుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. దళితుల పట్ల వివక్ష చూపుతూ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్పీని వెంటనే బదిలీ చేయాలని వినతి పత్రంలో కోరారు.13 మంది దళితులను లాఠీచార్జి చేసి గాయ పరచినప్పటికి నేటి వరకు పోలీసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయక పోవడం వివక్షకు అద్దం పడుతుందన్నారు. గాయాలకు కారణమైన వారిపై కేసు నమోదుచేయాలని కోరారూ. 18 మంది దళితులపై అక్రమంగా బనాయించిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యే మునేంద్ర, మల్లపు నాగరాజు ,మద్దాల శ్రీను,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు రక్ష - జగనన్న సురక్ష

విశాలాంధ్ర - నిడదవోలు : అర్హులైన లబ్ధిదారుల పథకాలకురక్ష జగనన్న సురక్ష కార్యక్రమమని శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు.స్థానిక నెహ్రూ నగర్ వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శ్రీనివాస నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో వంద శాతం సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక జగనన్న సురక్షకార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమం, సేవలు అందలేదనే పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో సీఎం జగన్ జగనన్న సురక్షను అమలుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కేవీ పద్మావతి, వైస్ చైర్మన్లు జీ. వెంకటలక్ష్మీ, వై. బాలరాజు,కౌన్సిలర్స్ కామిశెట్టి సత్యనారాయణ, వజరుద్దీన్,కొత్తపల్లి సుప్రియ,దాకే అనీల్ ,గుర్రం శాంతి శ్రీ,వైఎస్సార్సీపీ నాయకులు గాజుల రంగారావు. చంద్ బాషా, వార్డు సచివాలయ ఉద్యోగులు, గృహ సారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా రావులపాలెంలో బార్ ఏర్పాటు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బార్‌ను తొలగించాలని కోరుతూ సోమవారం టీడీపీ నాయకులు రావులపాలెం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం పాలసీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బార్లను కార్పొరేషన్, మున్సిపాలిటీలలో, పర్యాటక కేంద్రాల్లో మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియపులంకలో అనుమతి పొందినట్లు చెప్పబడుతున్న బార్‌ను నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామంలో ఏర్పాటు చేసారన్నారు. స్థానిక పంచాయతీ అధికారులు, అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై వారికి అధికారం లేకున్నా కొన్ని అనుమతులు మంజూరు చేసారన్నారు. మద్యం దుకాణాలు సైతం జాతీయ రహదారికి 500 మీటర్ల అవతల ఏర్పాటు చేయాలన్న నిబంధన ఉండగా, రావులపాలెంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఆర్టీసీ బస్ కాంప్లెక్స్, రెండు ప్రైవేటు హాస్పిటల్స్, బాలికల హాస్టల్, చిన్నపిల్లల స్కూలు ఉన్న ప్రాంతంలో ఈ బార్‌ను ఏర్పాటు చేసారన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో బారు ఏర్పాటు చేయడం సమాజానికి నష్టం కలిగిస్తుందన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడికి తలవొగ్గి ఈ బార్ ఏర్పాటుకు అధికారులు సహకరించా రని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటయిన ఈ బార్‌ను తొలగించి, సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టీటీడీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, మాసాబత్తుల ఆనందరావు, కాసా విజయసాగర్, పడాల బుల్లి కొండారెడ్డి ,సాధనాల శ్రీను, శీలం ఆంజనేయులు, రాధాకృష్ణ, మసకపల్లి శ్రీను, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కంసాలి గరువు ప్రజల ఇళ్లు కూల్చవద్దంటూ అధికారులకు వినతి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : తమ ఇళ్లను కూల్చవద్దు మహాప్రభో అంటూ ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్, తహశీల్దారుకు మమ్మిడివరం మండల టిడిపి ఆధ్వర్యంలో కంసాలిగరువు ప్రజలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ఇరవై అయిదు సంవత్సరాలుగా తాము అక్కడే నివాసముంటున్నామని, తాము ఇంటిపన్ను, కరెంటు బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఇలా తమకు నోటీసులు కూడా ఇవ్వకుండా నాలుగురోజుల క్రితం జెసిబిలతో తమ ఇళ్లను కూల్చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. దివంగత శాసనసభ్యుడు బత్తిన సుబ్బారావు హయాంలో ప్రభుత్వం పేదలకు ఈ భూమిని సేకరించి తమకు అప్పగించిందని, అప్పటినుండి తాము అక్కడే తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని గత ప్రభుత్వం తమకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పినా ఎందువలనో కార్యరూపం దాల్చలేదని అన్నారు. తమ ఇండ్లపై పడి తమను వేధించడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిచెల్లి అశోక్, పొద్దుకు నారాయణరావు, దొమ్మేటి రమణ కుమార్, నడింపల్లి శ్రీనివాసరాజు, పిల్లి నాగరాజు, మెండీకమల, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, గొల్లపల్లి గోపి, బుల్లెట్ ప్రసాద్, మట్టపర్తి రమణ, కంసాలి గరువు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

5న పాఠశాలల బంద్ పోస్టర్లు విడుదల



విశాలాంధ్ర - అమలాపురం : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో జూలై 5వ తేదీన పాఠశాలల బందుకు సంబంధించినటువంటి పోస్టర్లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సంఘటన కార్యదర్శి కంటెపల్లి నరేంద్ర రిలీజ్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నారాయణ శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు ఏకరూప దుస్తుల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలు మాట్లాడుతూ సిబిఎస్‌సి పేరుతో రాష్ట్రంలో ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులు నియంత్రించాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నాగేంద్ర, అమలాపురం బాగ్ కన్వీనర్ గణేష్, పవన్, రామచంద్రాపురం బాగ్ కన్వీనర్ దివాకర్ చందు, ధన కిరణ్, కాసు రాజు, దత్త కార్యకర్తలు పాల్గొన్నారు.

సీలింగ్ భూమికి పట్టాలివ్వాలి



విశాలాంధ్ర - జగ్గంపేట : 20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోర్డులు తొలగించి, సాగులో ఉన్న తమకే పట్టాలు ఇవ్వాలని రైతు కూలీ సంఘం-ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి, ఎంక్వైరీ చేసి సాగుదారులకే పట్టాలు మంజూరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు.

ఘనంగా సాయిబాబా గుడిలో గురుపూజోత్సవం

విశాలాంధ్ర - రాజోలు : గురుపౌర్ణమి సందర్భంగా రాజోలు శిరిడి సాయిబాబా గుడిలో సోమవారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం రాజోలు సాయిబాబా వారి గ్రామ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు గ్రామోత్సవంలో చక్కటి కోలాట ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ యాత్రాలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికి జగనన్న సురక్ష



విశాలాంధ్ర - మండపేట : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న సురక్ష సత్వర పరిష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. పట్టణంలోని సీతారామ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్‌లో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 7, 8, 18, 19 వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అర్హులైన వారి పథకాల లబ్ధికి అవసరమైన పత్రాలు వెంటనే అందజేయడానికి జగనన్న సురక్ష ఉపయోగ పడుతుందన్నారు. కమిషనర్ రామ్ కుమార్, వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్యబాబు, మండపల్లి రవికుమార్, నాయుడు లక్ష్మీ సౌజన్య అయ్యప్ప, 8వ వార్డు ఇన్‌చార్జి మండపల్లి రుద్రకాంత్‌లతో కలిసి పత్రాలు అందజేశారు.